క్లుప్తంగా

సంస్కృతి, సంప్రదాయాలు గొప్పవి



మాట్లాడుతున్న ఎమ్మెల్యే విజయరమణారావు

సుల్తానాబాద్: రాష్ట్ర సంస్కృతి, సంప్రదాయాలు గొప్పవని పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణారావు అన్నారు. మండల కేంద్రంలోని శ్రీవేణుగోపాలస్వామి ఆలయంలో శనివారం ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఎమ్మెల్యేకు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. అనంతరం ఆయనను పాలకవర్గం సన్మానించింది. మున్సిపల్ చైర్‌పర్సన్ గాజుల లక్ష్మి, వైస్ చైర్మన్ బిరుదు సమత, ఆలయ కమిటీ చైర్మన్ పల్ల మురళీధర్, భాస్కర్, మారుతి, బాదం వాణి, సముద్రాల రమేశ్, శ్రీనివాస్, రాజేంద్రప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

మంత్రికి దసరా శుభాకాంక్షలు



మంత్రితో మండల కాంగ్రెస్ నాయకులు

కమాన్‌పూర్: మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు మంథనికి వెళ్తున్న క్రమంలో శనివారం ఆయనను కమాన్‌పూర్ ఎక్స్ రోడ్డు వద్ద కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు వైనాల రాజు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ మేరకు ఆయనకు దసరా శుభాకాంక్షలు తెలిపారు. నాయకులు ఇనగంటి రామారావు, తదితరులు ఉన్నారు.

అనాథ చిన్నారులకు దుస్తుల పంపిణీ



దుస్తులు అందజేస్తున్న దాతలు

రామగుండం: పట్టణంలోని తబితా ఆశ్రమంలో ఫైట్ ఫర్ బెటర్ సొసైటీ, అభినయ కల్చరల్ ఆర్ట్స్ సంయుక్తంగా ఆశ్రమంలోని చిన్నారులతో కలిసి శనివారం దసరా వేడుకలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా చిన్నారులకు నూతన దుస్తులు, మిఠాయిలు అందజేశారు. అనంతరం వివిధ కూడళ్లలో నిస్సహాయులైన వారికి ఆహార పొట్లాలు, మిఠాయిలు అందజేశారు. సొసైటీ ప్రతినిధి మద్దెల దినేశ్, కళాకారులు రేణికుంట్ల రాజమౌళి, రాజసులోచన, స్రవంతి, శివ, శివాంక్, హిమాంషిక, వై.లెనిన్, గంగారపు ప్రసాద్, సుమంత్, కనకం విశ్వాస్ పాల్గొన్నారు.

జమ్మిమొక్కలు నాటిన బీఆర్‌ఎస్ ప్రతినిధులు



మొక్క నాటుతున్న బీఆర్‌ఎస్ ప్రతినిధులు

రామగుండం: మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్ ఆదేశాల మేరకు శనివారం విజయదశమి పర్వదినం పురస్కరించుకొని పట్టణ పరిధిలో బీఆర్‌ఎస్ నాయకులు జమ్మిమొక్కలు నాటారు. నాలుగు డివిజన్ల పరిధిలో విద్యుత్‌నగర్ శ్రీఅభయాంజనేయస్వామి, శ్రీభక్తాంజనేయస్వామి దేవాలయం, శివాలయం, సీనియర్ సిటిజన్ పార్కు, వివిధ ఆధ్యాత్మిక కూడళ్ల వద్ద బీఆర్‌ఎస్ నాయకులు జమ్మిమొక్కలు నాటారు. బీఆర్‌ఎస్ ప్రతినిధులు బొడ్డుపల్లి శ్రీనివాస్, సిరంశెట్టి శ్రీనివాస్, శివరాత్రి గంగాధర్, అత్హర్‌పాషా, నిమ్మని సంతోష్, గుండ్ల సంతోష్, దామోదర్‌రెడ్డి, నాడెం నరేందర్, మాడిశెట్టి రవి ఉన్నారు.

దుర్గామాత మండపంలో దీపోత్సవం

రామగుండం: పట్టణంలోని జెన్‌కో డీ–టైప్ క్వార్టర్లలో ఏర్పాటు చేసిన శ్రీదుర్గామాత మండపంలో శనివారం దీపోత్సవం నిర్వహించారు. అదే ప్రాంగణంలో జమ్మి చెట్టు ఏర్పాటు చేసి ప్రత్యేక పూజలు చేసి దసరా వేడుకలు ప్రారంభించారు. స్థానిక కార్పొరేటర్ కౌశిక లత, బీఆర్‌ఎస్ కార్మిక సంఘం ప్రతినిధి కౌశిక హరి, రవికుమార్ పాల్గొన్నారు.

చెట్టుపై నుంచి పడి గీత కార్మికుడికి గాయాలు

మంథని: మున్సిపల్ పరిధిలోని బోయిన్‌పేటలో ఆదివారం ఈత చెట్టుపై నుంచిపై పడి గీత కార్మికుడికి తీవ్ర గాయాలయ్యాయి. గంగాపురికి చెందిన తాటి శంకర్ ఈత కల్లు తీస్తుండగా ప్రమాదం జరిగింది. బలమైన గాయం కావడంతో కరీంనగర్‌లోని ఆస్పత్రికి తరలించారు.

ఘనంగా దసరా వేడుకలు

జిల్లావ్యాప్తంగా రామగుండం, పెద్దపల్లి, మంథని నియోజకవర్గాల్లో దసరా వేడుకలు, శమీ పూజలు శనివారం ఘనంగా జరిగాయి. మండలాల్లోని అన్ని గ్రామాల్లో పాఠశాల ఆవరణలో, దేవాలయాల్లో జమ్మి చెట్టుకు శమీ పూజలు చేశారు. అనంతరం జమ్మి ఆకు ఒకరికొకరు పెట్టుకొని అలయ్, బలయ్ తీసుకున్నారు. పెద్దవాళ్లకు జమ్మిపెట్టి ఆశీర్వాదం తీసుకున్నారు. – సాక్షి నెట్‌వర్క్



ఎలిగేడులో శమీపూజ



రామగుండం: జెన్‌కో గ్రౌండ్‌లో రావణ దహనం



కాల్వశ్రీరాంపూర్: జమ్మి వేడుకల్లో మహిళలు



ఓదెల మల్లికార్జునస్వామి దేవస్థానంలో..



యైటింక్లయిన్‌కాలనీ: దసరా వేడుకల్లో మహిళలు



కాల్వశ్రీరాంపూర్ పోలీస్‌స్టేషన్‌లో ఆయుధపూజ



కమాన్‌పూర్‌లో శమీపూజ



ఫెర్టిలైజర్‌సిటీ: చైతన్యపురి కాలనీలో శమీపూజలో కాలనీవాసులు



సుల్తానాబాద్: రథోత్సవంలో భక్తులకు ఆశీర్వాదం



కాల్వశ్రీరాంపూర్‌లో అలయ్ బలయ్



పెద్దపల్లి శాంతినగర్‌లో శమీపూజలో పాల్గొన్న స్థానికులు



జూలపల్లి: మండల కేంద్రంలో ఆర్‌ఎస్‌ఎస్ ఆధ్వర్యంలో దసరా వేడుకలు



కాల్వశ్రీరాంపూర్: శమీపూజలో పాల్గొన్న అధికారులు

ఘనంగా దుర్గామాత శోభాయాత్ర



జ్యోతినగర్: మహిళల కోలాట ప్రదర్శన



జూలపల్లిలో శోభాయాత్ర



యైటింక్లయిన్‌కాలనీ: సంతోష్‌నగర్‌లో..



కమాన్‌పూర్ ఎక్స్‌రోడ్డు వద్ద శోభాయాత్ర



ఫెర్టిలైజర్‌సిటీ: గౌతమినగర్‌లో..

దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా జిల్లావ్యాప్తంగా ఆయా గ్రామాల్లో నెలకొల్పిన అమ్మవారి విగ్రహాలను శనివారం, ఆదివారం రాత్రి ఊరేగించారు. మహిళల కోలాటాల నడుమ శోభాయాత్ర కనుల పండువగా నిర్వహించారు. అనంతరం నిమజ్జనానికి తరలించారు. – సాక్షి నెట్‌వర్క్



పెద్దపల్లిరూరల్: తుర్కలమద్దికుంటలో..



రామగుండం: రైల్వేస్టేషన్ ఏరియాలో..



ఎలిగేడు: మండల కేంద్రంలో శోభాయాత్ర



కాల్వశ్రీరాంపూర్‌లో దుర్గామాత ఊరేగింపు



సుల్తానాబాద్‌లో ర్యాలీ

చెడుపై విజయానికి ప్రతీక విజయదశమి

రామగిరి: చెడుపై మంచి విజయానికి ప్రతీకగా నిలిచే దసరా వేడుకలు ప్రజలందరూ సంతోషంగా జరుపుకోవాలని ఆర్జీ–3, ఏపీఏ జీఎంలు ఎన్.సుధాకర్ రావు, కె.వెంకటేశ్వర్లు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తొట్ల తిరుపతి యాదవ్ అన్నారు. శనివారం ఏఐటీయూసీ, ఐఎన్‌టీయూసీ సంయుక్తంగా సెంటనరీకాలనీ రాణిరుద్రమదేవి క్రీడా ప్రాంగణంలో నిర్వహించిన రాంలీలా కార్యక్రమంలో రావణాసుర దహనం నిర్వహించారు. ఏఐటీయూసీ, ఐఎన్‌టీయూసీ ప్రతినిధులు ఎం.రామచంద్రారెడ్డి, కోట రవీందర్‌రెడ్డి, ఆర్జీ–3, ఏపీఏ సేవాసమితి అధ్యక్షురాలు ఎన్.అలివేణి, కె.విజయలక్ష్మి, నాయకులు మర్రి ఓదెలు, కుమార్, రమేశ్ పాల్గొన్నారు.



వేడుకల్లో ఆర్జీ–3, ఏపీఏ జీఎంలు ఎన్.సుధాకర్‌రావు, కె.వెంకటేశ్వర్లు

పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



ఎలిగేడు: సుల్తాన్‌పూర్ జెడ్పీ హైస్కూల్లో..

ఎలిగేడు: మండలంలోని సుల్తాన్‌పూర్ జెడ్పీ హైస్కూల్లో 2001లో పదో తరగతి చదివిన విద్యార్థులు ఆదివారం పూర్వ విద్యార్థుల సమ్మేళనం జరుపుకున్నారు. ఈ సందర్భంగా తమకు విద్యాబుద్ధులు నేర్పిన గురువులను సన్మానించారు.



కమాన్‌పూర్: సమ్మేళనంలో విద్యార్థులు

శారద విద్యానికేతన్‌లో..

కమాన్‌పూర్: మండలంలోని జూలపల్లిలోని శారద విద్యానికేతన్ పాఠశాలలో 2004–2005లో పదో తరగతి వరకు, కమాన్‌పూర్ బాపూజీనగర్‌లోని మాతృశ్రీ విద్యాలయంలో 2003–04లో పదో తరగతి వరకు చదవుకున్న పూర్వ విద్యార్థులు ఆదివారం ఆత్మీయ సమ్మేళనం నిర్వహించుకున్నారు. అనంతరం విద్యాబోధన చేసిన గురువులను సన్మానించారు.

రోడ్డు ప్రమాదంలో ఒకరి మృతి

సుల్తానాబాద్‌రూరల్: సుల్తానాబాద్ మండలం భూపతిపూర్ గ్రామ శివారులోని రాజీవ్ రహదారిపై ఆదివారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో మండలంలోని మంచిరామికి చెందిన సింగారపు రాజు(29) మృతి చెందాడు. ఎస్సై శ్రావణ్‌కుమార్ తెలిపిన వివరాల ప్రకారం.. సింగారపు రాజు ద్విచక్ర వాహనంపై దుబ్బపల్లికి వెళ్లి తిరిగి సుల్తానాబాద్ వైపునకు వస్తుండగా గుర్తు తెలియని వాహనం ఢీకొట్టగా ద్విచక్ర వాహనంపై నుంచి కింద పడ్డాడు. ఈక్రమంలో వెనుక వస్తున్న మరో వాహనం ఎక్కడంతో రాజు మృతదేహం నుజ్జునుజ్జు అయింది. పోలీసులు మృతదేహాన్ని సుల్తానాబాద్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. మృతుడికి భార్య సౌమ్య, ఇద్దరు కూతుర్లున్నారు. మృతుడు భూపతిపూర్ మాజీ సర్పంచ్ కవ్వంపెల్లి జమున–తిరుపతి దంపతుల అల్లుడు.

క్రైం న్యూస్

దసరా ఉత్సవాల్లో యువకుల వీరంగం

గోదావరిఖని: దసరా ఉత్సవాల్లో మద్యం సేవించి ప్రజలను భయభ్రాంతులకు గురిచేసిన తొమ్మిది మందిపై కేసు నమోదు చేసినట్లు గోదావరిఖని వన్‌టౌన్ పోలీసులు తెలిపారు. స్థానిక సింగరేణి జవహర్‌లాల్‌నెహ్రూ స్టేడియంలో నిర్వహించిన రామ్‌లీలా వేడుకల్లో పాల్గొన్న రోషన్, కిషన్, చోటూ, బన్నీ, పాండు, అభిలాష్, చిన్నా, చిగుర్ల అనిల్, గొడుగు వెంకటేశ్ పరస్పరం దాడి చేసకుని ప్రజలను భయభ్రాంతులకు గురిచేశారు. కానిస్టేబుల్ జె.మహేశ్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు పేర్కొన్నారు.

యువకుడిపై దాడి

గోదావరిఖని: స్థానిక మార్కండేయ కాలనీలోని లార్డ్‌కృష్ణ ఆలయ సమీపంలో శనివారం రాత్రి ముగ్గురిపై దాడిచేసిన వారిపై కేసు నమోదు చేసినట్లు పోలీసులు పేర్కొన్నారు. మార్కండేయకాలనీకి చెందిన జంగ రణధీర్‌రెడ్డిపై గాంధీనగర్‌కు చెందిన అరవింద్, పరుశరాంనగర్‌కు చెందిన నాగిరెడ్డి నిఖిల్‌రెడ్డి, అడ్డగుంటపల్లికి చెందిన కొమ్ము శ్రీనివాస్ దాడికి పాల్పడినట్లు పోలీసులు తెలిపారు. కత్తులు బీరుసీసాలు, రాళ్లతో బైక్‌పై రణధీర్‌రెడ్డిని వెంబడించారన్నారు. ఈక్రమంలో బాధితుడు తన అన్న సంజయ్‌రెడ్డికి ఫోన్‌చేయగా స్నేహితుడు వెంకటేశ్‌తో కలిసి అక్కడికి చేరుకున్నారు. అక్కడకు వచ్చిన సంజయ్‌రెడ్డి, వెంకటేశ్‌పై కూడా నిందితులు దాడికి పాల్పడ్డారన్నారు. పాతకక్షలు దృష్టిలో పెట్టుకుని దాడి చేసినట్లు పోలీసులు తెలిపారు.

కొత్త సినిమా పోస్టర్ ఆవిష్కరణ



పోస్టర్ ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే రాజ్‌ఠాకూర్

గోదావరిఖని: 'ఖని' పారిశ్రామిక ప్రాంత కళాకారులు నటించి నిర్మించిన కొత్త సినిమా పోస్టర్‌ను రామగుండం ఎమ్మెల్యే రాజ్‌ఠాకూర్ శనివారం రాత్రి సింగరేణి స్టేడియంలో ఆవిష్కరించారు. స్థానిక కళాకారులు నటించిన ఈ సినిమాను ఆదరించాలని కోరారు. తెలుగు రాష్ట్రాల్లో కొత్తసినిమా విడుదలకు సిద్ధం అవుతున్నట్లు డైరెక్టర్ అజర్ తెలిపారు.

దుర్గామాతకు ప్రత్యేక పూజలు

గోదావరిఖని: దుర్గామాత విగ్రహాలకు ఆదివారం నిర్వహించిన ప్రత్యేక పూజల్లో రామగుండం ఎమ్మెల్యే పాల్గొన్నారు. గోదావరి నదికి నిమజ్జనానికి వెళ్తున్న అమ్మవారి విగ్రహాలను ఆయన దర్శించుకుని పూజలు చేశారు.